విశాలాంధ్ర కృష్ణా జిల్లా

స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో 'అల్లూరి' ఎందరికో స్ఫూర్తి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను ఫణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. కృష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం కలెక్టర్ లోని స్పందన సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి తదితరులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నతమైన శక్తి. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు. మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్య పోరాటం కోసం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన గొప్ప వీరుడు అని తెలిపారు. నిర్లక్ష్యానికి గురైన జాతుల అభ్యున్నతి కోసం మన్య వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటాన్ని త్యాగాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అందరికీ మేలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహనీయులు జయంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా జయంతి, మహోన్నత ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానంద జయంతి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు జయంతి సందర్భంగా మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జులై 4వ తేదీన మన జీవితంలో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయులు పుట్టారని, ఇటువంటి మహనీయులు పుట్టిన మన ఆంధ్రప్రదేశ్లో మనం పుట్టడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి వెంకన్న, మాజీ హాస్పిటల్ చైర్మన్ తలారి సోమశేఖరరావు, కార్పొరేటర్ సుధాకర్, సీనియర్ నాయకులు వాలిశెట్టి తిరుమలరావు, జగన్మోహన్రావు, చిన్ని, సుబ్బారావు గోకుల్ శివ, వాడపల్లి మహేష్, లోగిశెట్టి వెంకటస్వామి, ఆళ్ల మాధవ, శివకోటి రాజేంద్రప్రసాద్, మహిళా అధ్యక్షురాలు లంకి శెట్టి నీరజ, మహిళా నాయకురాలు బడుగు బడుగు రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

డెంగీ నివారణ ర్యాలీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వైద్యాధికారులు డెంగ్యూ వ్యాధి పై అవగాహన కల్పించారు. దోమల నిర్మూలనకు చేపట్టాల్సిన కార్యక్రమాల పైకూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ ఎం వేదరాజ్, డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డి శంకర్రావు, సూపర్వైజర్ బి విజయ్ కుమార్, హెచ్ వి లు విజయ దుర్గ, విజయ్ కుమారి, పీహెచ్ఎన్. డి శ్రీలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

గోపు సత్యనారాయణ కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : మండల పరిధిలోని తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 కుర్చీలు (పది వేలు రూపాయలు విలువ) కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గతంలో కూడా ఈ హాస్పిటల్ కి తన సొంత డబ్బులతో సిబ్బందిని ఏర్పాటు చేసానని,అదే విధంగా రాబోయే కాలంలో కూడా విద్య, వైద్య రంగానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జొన్నల బాబురావు, కొక్కిలిగడ్డ జయకృష్ణ, బోలిశెట్టి నాని, బోట్ల సుబ్రహ్మణ్యం, వీర చిన్న, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వపాలెంలో రంగా జయంతి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వపాలెం గ్రామంలో మంగళవారం రంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఆ గ్రామంలో గల వంగవీటి మోహన రంగా విగ్రహానికి పామర్రు నియోజకవర్గతెలుగుదేశం పార్టీ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులునన్నపనేని వీరేంద్ర, మువ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ తెలుగుదేశం శాఖ అధ్యక్షుడు కాట్రగడ్డ శ్రీనివాసరావు, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పొలాలు

విశాలాంధ్ర-కూచిపూడి : ఒకవైపు పంట కాలవలో నీరు, మరొకవైపు విపరీతంగావర్షపు నీరుతో వరి నాటు వేసిన పొలం జలమయమై నాటు వేసిన వరి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ఆ పొలం సాగు చేస్తున్న కౌలు రైతు పాట్లు వర్ణనాతీతం. పెదపూడి గ్రామానికి చెందిన కామిశెట్టి వెంకటేశ్వరరావు కూచిపూడి గ్రామంలోని పొలం కౌలుకు చేస్తున్నాడు. ఈ నెల 1న వరి నాటు వేశారు. ఆ రాత్రి పొలం సమీపంలోని పంట కాలవలో నీరు విపరీతంగా రావడంతో ఆ నీరు పొలంలోకి చేరింది. దానికి తోడు సోమవారం రాత్రి తెల్లార్లు తోపాటు మంగళవారం కూడా కురిసిన వర్షం తో మోకాలు లోతు నీటితో ఆ పొలం సముద్రంగా మారింది.

రూరల్ పోలీస్ స్టేషన్లో అల్లూరి జయంతి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దేశం కోసం బ్రిటీష్ దొరలకు ఎదురెల్లి తన ప్రాణాలు సైతం లెక్క చేయని మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు జయంతి జరుపుకోవడం ఆనందాన్నిస్తుందని రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చాణిక్య అన్నారు. మంగళవారం స్థానిక మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి నిర్వహించారు. తొలుత అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఎస్సై పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సంతా వానే..

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఉయ్యూరు నుండి కూచిపూడి వెళ్ళే 222కె బస్ లో వర్షంతో ఏ సీటు చూసిన వర్షమేనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఉయ్యూరు నుండి కూచిపూడి వచ్చి విజయవాడ వెళ్ళే సమయంలో భారి వర్షం రావడంతో బస్సులో సీట్లు తడిసిపోయి వానతో బస్సు లో వున్న ప్రయాణికులు తడిసి ముద్దయ్యామని వాపోయారు. ఉయ్యూరు డిపోలో చాలా బస్సుల పరిస్థితి ఇంతేనని ప్రయాణికులు అంటున్నారు. కాలం తీరిన బస్సులతో ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఎక్కడ ఆగిపోతాయో దేవుడికే ఎరుక ని ప్రయాణికులు అంటున్నారు.

రైతులకు స్వామినాథ్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

విశాలాంధ్ర-గన్నవరం : రైతులకు స్వామినాద్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరరావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు మంగళవారం గన్నవరం మండలంలోని బుద్దవారం, అల్లపురం, గన్నవరం, చిక్కవరం, గొల్లనపల్లి, కొండపావులూరు, పురుషోత్తపట్నం, గ్రామ సచివాలయం కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న విధానాలు అమలు చేయాలని, ఎకరానికి రూ.10 వేలు సాగు ఖర్చులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రైతుకు రూ.10 వేలు పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలు రైతులకు అన్ని రకాల పంటలకు రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం నియోజకవర్గ రైతుసంఘం కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, కట్టవరపు విజయ రావు, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎన్ మోహనరావు, పి శంకరవు, వెంగళ్ల శివయ్య, బెనర్జీ రైతులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయంలో రైతు వినతి పత్రం

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం తెల్లప్రోలు గ్రామ సచివాలయంలో మంగళవారం రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రైతు సంఘం గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు శనగల సుబ్బారెడ్డి అందజేశారు. పెద్దఅవుటపల్లి గ్రామ సచివాలయంలో రైతు నాయకులు మంచికంటి సాంబయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.

అంబేద్కర్ విగ్రహంపై దాడికి డీహెచ్‌పీఎస్ ఖండన

విశాలాంధ్ర-మచిలీపట్నం : అంబేద్కర్ విగ్రహంపై దాడికి డీహెచ్‌పీఎస్ నాయకులు కరపాటి సత్యనారాయణ, యర్రంశెట్టి ఈశ్వరరావు, కరపాటి స్వామి, లింగం ఫిలిప్ ఖండించారు. అంబేద్కర్ విగ్రహంపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్లితే.. వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా మంగళవారం రాత్రి స్థానిక 30వ డివిజన్ శారదానగర్‌లో కొంత మంది డీజేతో వెళ్లి భారీధ్వనితో ర్యాలీ చేస్తున్నారు. వారిని కొందరు యువకులు సౌండ్ తగ్గించమని అడిగారు. వెంటనే వారిని చితకబాది అంబేద్కర్ విగ్రహంపై చెప్పులు, రాళ్ళు, కర్రలతో దాడి చేశారు. దీంతో దళిత హక్కుల జేఏసీ ఆధ్వర్యంలో అన్ని సంఘాలతో ఇనకుదురు పోలీసుస్టేషన్ ఎదుట ఎదుట రాస్తారోకో నిర్వహించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆందోళన చేస్తున్నవారికి డీఎస్పీ వచ్చి అదుపులోకి తీసుకొని వారిపై కేసునమోదు చేస్తామని, ఆందోళన చేస్తున్న వారిని సర్ది చెప్పగా అక్కడనుండి ర్యాలీగా వెళ్లి లక్ష్మీటాకీస్ సెంటరులో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకు న్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెలుగుజాతిలో జన్మించిన విశిష్టవ్యక్తి పింగళి

విశాలాంధ్ర-చల్లపల్లి : జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగుజాతిలో జన్మించిన విశిష్ట వ్యక్తి అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ప్రముఖ సినీనటుడు త్రిపురనేని సాయిచంద్‌తో కలిసి మంగళవారం చల్లపల్లి మండలంలో పర్యటించిన ఆయన చల్లపల్లి, యార్లగడ్డలలోని వెంకయ్య విగ్రహాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, వెంకయ్య స్వగ్రామం కావటంతో యార్లగడ్డ గ్రామానికి ఎంతో ప్రశస్తి లభించిందన్నారు. యార్లగడ్డ అంటే పింగళి వెంకయ్య గ్రామం అని చాటాలన్నారు. యార్లగడ్డలో స్థలం ఎంపికచేస్తే ఎక్కడాలేని విధంగా వెంకయ్య పెద్ద విగ్రహం ప్రతిష్ఠించి ప్రముఖులను ఆహ్వానించి కార్యక్రమం చేస్తానని హామీఇచ్చారు. జాతీయభావాలతో మహనీయుల స్ఫూర్తిని అందిపుచ్చుకుని వారి గొప్పతనాన్ని నేటితరానికి తెలియచేసేందుకు ప్రయత్నిస్తున్న అరుదైన సినీనటుడు సాయిచంద్ అన్నారు. 60వ వర్ధంతి సందర్భంగా పింగళి గొప్పతనాన్ని చాటిచెప్పేందుకు సాయిచంద్ చేస్తున్న ప్రయత్నాలను అభినందించారు.

గాంధీజీ, వెంకయ్యలకు సినీనటుడు సాయిచంద్ నివాళులు

చల్లపల్లిలోని మహాత్మా గాంధీ స్మృతివనాన్ని ప్రముఖ సినీనటుడు త్రిపురనేని సాయిచంద్ సందర్శించారు. పింగళి వెంకయ్య 60వ వర్ధంతి సందర్భంగా వచ్చిన సాయిచంద్ గాంధీ స్మృతివనంలోని ధ్యానముద్రలో ఉన్న గాంధీజీ అతిపెద్ద విగ్రహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలోని జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చల్లపల్లి వచ్చిన సాయిచంద్ను సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ మెర్ల రాంబాబు, కార్యదర్శి పి.వి. మాధవేంద్ర రావు, పెదకళ్లేపల్లి సర్పంచ్ అ సంధ్యారాణి, నేతలు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, నిడమానూరి దిలీప్కుమార్, షేక్ నబీఘోరీ, రావి చిట్టి, తాతా ప్రదీప్, గోవాడ చంటి, తుటారం ప్రసాద్, మోర్ల శివ, రావి రాజేశ్వరరావు, వరదా హరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష క్యాంపులో ధ్రువపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 11 రకాల ధ్రువపత్రాలను ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా అందించటానికి మండలంలో వెంట్రప్రగడ1వ సచివాలయం పరిధిలో వాలంటీర్ల ద్వారా అర్జీలు పెట్టుకున్న వ్యక్తులకు 279 ధ్రువపత్రాలను ఎంపీపీ గోగం సురేష్, జడ్పిటిసి మండవ దేదీప్య, ఎంపిటిసి జాజుల శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ల చేతుల మీదుగా మంగళవారం ధ్రువపత్రాలను పంపిణీ చేసినట్లు ఎంపీడీవో టీ. సీతా మహాలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి. నాగభూషణం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాగర్ రాణి, వీఆర్వోలు చాట్ల అజయ్, వెంకట్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ గౌహతిలో డేటా సైన్స్ అండ్ ఏఐ ఆన్‌లైన్ బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ ప్రోగ్రాం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని టాప్-7 ఇంజినీరింగ్ విద్యాసంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గౌహతి, ప్రపంచంలోని ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్‌లలో ఒకటైన బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (హానర్స్) డిగ్రీ ప్రోగ్రాం ఇన్ డేటా సైన్స్ అండ్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఆన్ కోర్సెరా ప్లాట్‌ఫారమ్‌పై ప్రారంభిస్తోంది. ఈ ఆన్‌లైన్ డిగ్రీ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు అధిక చెల్లింపు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉపాధి అవకాశాల కోసం సిద్ధం చేస్తుంది. డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్‌లో బీఎస్సీ (ఆనర్స్) కోసం ఈనెల 19 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని, అక్టోబర్ లో తరగతులు ప్రారంభం అవుతాయని ఐఐటీ గౌహతి ప్రతినిధులు తెలిపారు.

'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అయ్యంకి, పెదపూడి సచివాలయాలలో మంగళవారం సాయంత్రం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యంకి లో గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాజులపాటి పార్వతి,ఈవో పిఆర్ డి వీర్ల సీతారామరాజు పాల్గొని ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వెల్లడించారు. ఈ సందర్భంగా సుమారు 350 మందికి పైగా ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలలో అర్జీలు దాఖలు చేసుకున్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పెదపూడి సచివాలయంలో గ్రామ సర్పంచ్ తాతా రజిని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎండిఓ జి సుధాప్రవీణ్, పి ఆర్. ఏ. ఈ. బి రామారావు పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి ఏ డి వి ఎల్ ప్రసాద్,మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు. ఈ సచివాలయ పరిధిలో 270 మందికి పైగా అర్జీలు దాఖలు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

'భవిష్యత్తుకు గ్యారెంటి'

విశాలాంధ్ర-పెడన : సైకో పోవాలి సైకిల్ రావాలి అని ప్రజలు కోరుకుంటు న్నారని పెడన నియోజకవర్గం ఇంచార్జ్ కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం పట్టణంలోని 18 వ వార్డులోని ఇందిరా కాలనీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూదోచేయ్ దాచేఅనే నినాదంతో వైసిపి పాలన అక్రమ దందాకు అడ్డాగా తయ్యారయిందని కృష్ణ ప్రసాద్అన్నారు.రాష్ట్రంలో రైతాంగం భీమా పరిహారం అందక గిట్టుబాటు ధరలు లేక దగాపడ్డారని కృష్ణ ప్రసాద్ అన్నారు.వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక పరిశ్రమలు మూతపడ్డాయని అన్నారు. రాష్ట్ర బీసీకార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డువేణుగోపాలరావు మాట్లాడుతూపట్టణంలో పారిశుధ్యం అధ్వాన్నంగా, మంచినీటి సరఫరాలో విఫలం, డ్రెయిన్లు పొంగిపొర్లుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యాం, చందన నారాయణరావు, 18 వ వార్డు ఇంచార్జ్ సేనాపతి అజయ్కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర దేవాంగ సాధికార కమిటీ సభ్యులు యర్రా. నాగరాజు(రాజా) టిడిపి ప్రధాన కార్యదర్శి ,వహబ్ ఖాన్, బొడ్డు దీక్షానందుడు,మాజీ కౌన్సిలర్లు సేనాపతి శివపార్వతి, భూసం ఆనందరావు,బెజవాడ నాగరాజు, పరసా సూర్యనారాయణ,బొర్రా కాశీ, కమ్మగంటి బాబు పరసా జితేంద్ర, వెలికట్ల ప్రసాదు,ఎండీ హమిదుల్లా,జీవన్, వంగపాటి నాగరాజు,ఖుర్షీద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అల్లూరి 125 వ జయంతి కార్యక్రమం నిర్వహించినట్లు ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ తెలిపారు. తొలుత పూలమాల వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు , పాఠకులకు అల్లూరి గురించి వివరించారు. అల్లూరి 1897 జూలై 4 న జన్మించారని, అతను స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక మహోజ్వల శక్తి అని , స్వాతంత్ర్య చరిత్రలో ఈయన ఒక ప్రత్యేక అధ్యాయం అని పేర్కొన్నారు.సాయుధ పోరాటంతోనే స్వతంత్రం సిద్ధిస్తుంది అని నమ్మి దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. కేవలం 27 సంవత్సరాల వయసులోనే నిరక్షరాస్యులు, అమాయకులు, నిరుపేదలు అయిన అనుచరులతో , చాలా పరిమిత వనరులతో బ్రిటీషు వారిని ఢీకొన్నాడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి, వై ధనలక్ష్మి, కే రాంబాబు , కుమార్, దుర్గాంబ, పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక గుడ్‌మెన్‌పేటలోని లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ వేశపోగు జాక్ టీమ్, జాక్ బ్రెంట్ రాయ్, రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. మంగళవారం లవ్ అండ్ కంపాషన్ మినిస్ట్రీస్ వేశపోగు జాకబ్ మెమోరియల్ చర్చ్ ఆవరణలో పలువురుకు కంటి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోడ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రేవ పాస్టర్ వేశపోగు విజయబాబు మాట్లాడుతూ దేవుని కృపవల్ల తమ చర్చి అధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమలు కుష్టి వ్యాధిగ్రస్తులకు వస్తువులు పంపిణీ, ఏజెన్సీలో ఉన్న ట్రైబల్ ప్రజలకు దుస్తులు, ఆహర వస్తువులు పంపిణి చేయడం జరిగిందన్నారు. విజయవాడకు చెందిన శ్రీదేవి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యులు డాక్టర్ వాసు, టెక్నీషియన్లు ప్రసాద్, నరేష్, తంబిలు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్‌మన్‌పేట, కకర్లవీధికి చెందిన 100 మందికి ఉచితంగా కంటీ పరీక్షలు నిర్వహించారు.

ఘనంగా 'అల్లూరి' జయంతి

విశాలాంధ్ర-గుడివాడ : తెల్లదొరల బానిస సంకెళ్ళతో మగ్గిపోతున్న మన్యం ప్రజల కోసం తన ప్రాణాలను తెల్లదొరల తూటాలకు ఎదొరొడ్డి స్వాతంత్ర సమరోద్యమానికి పునాది వేసింది అల్లూరి సీతారామరాజును ప్రతి ఒక్కరు అదర్శంగా తీసుకోవలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక స్థానిక నూతన మున్సిపల్ కార్యాలయం సమీపంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసిన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజులో ఉన్న తెగువ పోరాడే తత్వం ప్రతి ఒక్కరిలో ఉండాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రూరల మండల అధ్యక్షుడు వాసే మురళీ, రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి, పట్టణ మహిళ అధ్యక్షా, కార్యదర్శులు యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మి, నాయకులు పంద్రాజు సాంబశివరావు, వేణుబాబు, మాదాల సునీత, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: వేల్పూరు మండల పరిషత్ పాఠశాల లో మాజీ సర్పంచ్ తిరుమలశెట్టి బోసుబాబు విద్యార్థులు కు అవసరమైన నోట్ పుస్తకాలు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. మంగళవారం సదరు పాఠశాలలో బోసుబాబు తల్లిదండ్రులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు చిట్టెమ్మ జ్ఞాపకార్థం రూ.3500 లు విలువైన నోటు పుస్తకాలు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు యేనుగ మస్తాన్ రావు రెడ్డి కార్పోరేషన్ డైరెక్టర్ కె.రాంబాబు గుడివాడ తాతయ్య టి.నాగేశ్వర రావు సుదర్శన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో 'అల్లూరి' ఎందరికో స్ఫూర్తి

నగర మేయర్ భాగ్యలక్ష్మి, వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : దేశ స్వాతంత్ర్యం కోసం, స్వయం పాలన కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి బ్రిటీష్ పరాయి పాలకులతో పోరాడిన అల్లూరి సీతారామరాజు త్యాగం గొప్పదని, స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఎందరికో స్ఫూర్తి కలిగించిన ఆయన అమరత్వం అజరామరమని వీఎంసీ మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కొనియాడారు. నగర పాలక సంస్థ కార్యాలయం ఎంట్రన్స్‌లో అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కమిషనర్‌తో పాటు మేయర్ భాగ్యలక్ష్మి, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ అప్పాజీ, అదనపు కమిషనర్ ఎం.శ్యామల, సీఎంహెచ్‌వో డాక్టర్ పీ.రత్నావళి, సిటీ ప్లానర్ ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్, మేనేజర్ బి.శ్రీనివాస్, నగర పాలక సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. తొలుత మేయర్, కమిషనర్ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిస్వార్థ స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోన్నతమైన శక్తి, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు. మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అన్నారు. నిర్లక్ష్యానికి గురైన జాతుల అభ్యున్నతి కోసం మన్య వీరుడు చేసిన పోరాటం, త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ మేలుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పీఎంజే జ్యువెల్స్‌కి మహేష్ కూతురు సితార బ్రాండ్ ఫేస్‌గా 'సితార కలెక్షన్స్' ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : నాణ్యత ప్రమాణాల్లో దక్షిణ భారత్ లోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన పీఎంజే జ్యువెలరీ బ్రాండ్ ఆధ్వర్యంలో రూపొందించబడి, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'సితార సిగ్నేచర్ కలెక్షన్స్' అంతర్జాతీయ వేదికపై ఆవిష్కృతం కాబోతుంది. పీఎమ్ జే జ్యువెల్స్, ఎంటర్టైన్మెంట్ వేదికలపై వెలిగిపోతున్న టాలీవుడ్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సితారను పీఎమ్ జే తమ కలెక్షన్స్ కు బ్రాండ్ ఫేస్ గా ఎంచుకుంది. ఈ అంతర్జాతీయ వేదికలతో పాటు జూలై 13న విజయవాడలో ప్రత్యేకంగా అతి పెద్ద వివాహ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

హక్కులకై పోరాడిన 'అల్లూరి'

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గిరిజన హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ స్వర్గీయ అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోదులు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గిరిజనలను సంఘటితం చేసిన మహోన్నత వ్యక్తి అని కోనియాడారు. బ్రిటీష్ అటవీ చట్టం నుండి గిరిజనలను కాపాడేందుకు అనేక పోరాటాలు చేసిన ఆయనఅధ్యాత్మిక వేత్త కూడా అని అన్నారు. స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఆయన చూపిన తెగువ, ధైర్యాన్ని, నిబద్ధత, దేశభక్తిని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలుగునాట ఆంగ్లేయులను ఎదుర్కొన్న మహోజ్వల శక్తి మన్యం వీరుడు అల్లూరి అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాట ఉద్యమం ద్వారా బ్రిటీష్ వారి నుండి గిరిజన ప్రజలకు విముక్తి కలిగించేందుకు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజన్నారు. ఆయన అకుంఠిత దీక్ష, సాహసం, ఏకగ్రత, పోరాట పటిమ నేటి యువతకు స్పూర్తి దాయకమన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం సిద్దిస్తుందని దాని కొరకే తన ప్రాణాలు అర్పించిన వీరుడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్‌కుమార్‌లు డీఆర్‌డీఏ పీడీ కే.శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాంగదయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఆర్‌డబ్ల్యుఎస్, ఎన్‌టీటీపీఎస్, ఏపీహెచ్ఎంఈఎల్, వైద్య, ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, రెవిన్యూ అన్ని ప్రభుత్వ రంగాలలో దశాబ్దాల తరబడి శ్రమిస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ బేషరతుగా తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్. కోటేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వ రంగాలలో శాశ్వత పని స్వభావం కలిగిన పనులలో, కాంట్రాక్టు లేబర్ పద్ధతి కొనసాగించకూడదని చట్టాలు నిర్దేశిస్తున్నా, అందుకు విరుద్ధంగా పాలకులు కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేసే కాంట్రాక్టు లేబర్ విధానాన్ని అమలు జరుపుతూ, అతి తక్కువ వేతనాలు ఇస్తూ కట్టు బానిసలుగా వెట్టి చాకిరి చేయించుకోవడం అన్యాయం అని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోనికి వస్తే పర్మినెంట్ చేస్తామని, ప్రణాళికలతో ప్రలోభ పెట్టడం తప్ప, అధికారంలోకి వచ్చిన తర్వాత మరల ఎన్నికల గడువు సమీపిస్తున్న సమయంలో, మరల అవే ఆశలు చూపించడం పెట్టుబడిదారీ పార్టీలకు ఆనవాయితీగా మారిందని ఆరోపించారు. ఇప్పటికైనా చట్టపరిధిలో అన్ని ప్రభుత్వరంగాలలో సంవత్సరాలు తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు అందరిని, ఎలాంటి మినహాయింపులు లేకుండా తక్షణమే రెగ్యులరైజ్ చేసి తమ చిత్తశుద్ధిని ఇప్పటికైనా రుజువు చేసుకోవాలని డిమాండ్ చేశారు. చేసిన వాగ్దానాలను విస్మరిస్తే కార్మికులే తిరగబడి తమ హక్కును సాధించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మహిళ సమాఖ్య నాయకురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు, వివిధ ప్రభుత్వ రంగ సంస్థల కు చెందిన యూనియన్ నాయకులు జి రాము, పిల్లి శివయ్య, షేక్ సుభాని, సుబ్బారావు, మధుసూదన్ రావు, నాగరాజు, కృష్ణ, మాణిక్యం, ప్రసాద్, దుర్గారావు, జమలయ్య తదితరులు నాయకత్వం వహించారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

విశాలాంధ్ర-గంపలగూడెం : తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు రూ.10 వేలు సాగు సాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు గంపలగూడెం మండలం అర్లపాడు సచివాలయం వద్ద రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ మంగళవారం ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నం. సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు రూ.2.45 లక్షల రుణభారంతో ఉన్నారు. దేశంలో ఆత్మహత్యల్లో మన రాష్ట్రం మూడో స్థానంలో ఉంది. వీళ్ల అత్యధికలు పేద రైతులు, కౌలు రైతులే ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఆశాస్త్రీయంగా ప్రకటించారు. రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్.నాగుల్‌మీరా మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ మేరకు(సీటు ప్లస్ 50) అమలు చేయాలని, రైతులు, కౌలు రైతుల అన్ని రకాల పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమనం చట్టం తేవాలని, పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును దృష్టిలో ఉంచుకొని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ ఉపకరణాలు సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిలుకూరు. వెంకటేశ్వరావు మాట్లాడుతూ రైతు కష్టించ పండించిన పంట చేతికి వచ్చే దశలో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని, పండించిన పంటకు గిట్టుబా బాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు ,కౌలు రైతులు పాల్గొన్నారు.

సీపీఐ సభ్యులు కృష్ణమూర్తి మృతి

విశాలాంధ్ర-విజయవాడ : భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ ఇజ్జాడ అప్పల నాయుడు పెద్ద అల్లుడు చూళ్ల కృష్ణమూర్తి (68) మంగళవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి నగర్‌లోని స్వగృహంలో కన్నుమూశారు. షుగర్ వ్యాధితో బాధపడుతున్న ఆయనకు గుండెపోటు రావటంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు కృష్ణమూర్తి నివాసానికి వచ్చి భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, 6వ డివిజన్ అభివృద్ధి కోసం పని చేశారని చెప్పారు. ఇజ్జాడ అప్పల నాయుడు, ఇజ్జాడ లక్ష్మీ కార్పొరేటర్లుగా గెలుపొందటానికి కృషి చేశారన్నారు. ఆర్ఎంపీ వైద్యులుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు. కృష్ణమూర్తి భార్య రాజ్యలక్ష్మి పార్టీలో పని చేస్తున్నారని ఆయన కుటుంబం అంతా కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతున్నారని చెప్పారు. కృష్ణమూర్తి మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, నగర కార్యవర్గ సభ్యులు ఇజ్జాడ లక్ష్మీ, అప్పురబోతు రాము, పార్టీ సీనియర్ నాయకులు సింగరాజు సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ కులుకు రాజశేఖర్, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, 6వ డివిజన్ కార్యదర్శి పదాల కనకారావు, సహాయ కార్యదర్శులు నాజాని రాజారావు, పందిరి నూకరాజు, కోశాధికారి కరణం కొండ, నాయకులు లాల్‌మోహన్, గురివిందుల అసిరి నాయుడు, మహిళా సమాఖ్య నాయకులు ఇజ్జాడ పెద్ద లక్ష్మీ, లోలుగు లక్ష్మి ఉన్నారు. కృష్ణమూర్తి అంతిమ యాత్ర బుధవారం ఉదయం 11 గంటలకు ఇజ్జాడ అప్పలనాయుడు ఇంటి వద్ద నుంచి బయలుదేరుతుందని కుటుంబసభ్యులు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో మాజీ ఎంపీపీ మృతి

మాగంటి కృష్ణమోహన్ (ఫైల్)

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో విస్సన్నపేట మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు మాగంటి కృష్ణమోహన్(చిట్టిబాబు)(65) హఠాన్మరణం చెందారు. స్థానిక నూజివీడు రోడ్డులో ద్విచక్రవాహనంపై వస్తుండగా, ఆర్టీసీ బస్సు ఢీకొనటంతో ఆయన తీవ్రగాయాలపాలయ్యారు. స్థానికులు వైద్యసేవలకు విజయవాడ తరలించగా, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కేఎస్.జవహర్, మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్, నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్‌తో సహా, టీడీపీ, వివిధ రాజకీయపార్టీలకు చెందిన పలువురు స్థానిక నేతలు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. చాంబర్ ఆఫ్ కామర్స్ పిలుపు మేరకు సంతాపసూచకంగా విస్సన్నపేటలో కొన్ని గంటలపాటు వ్యాపారులు దుకాణాలను మూసివేశారు. చిట్టిబాబు మరణ సమాచారం తెలుసుకున్న విజయవాడ ఎంపీ కేశినేని నాని ఫోన్ ద్వారా కుటుంబసభ్యులకు సంతాపం తెలిపారు. ఆయనకు తల్లి, భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-తిరువూరు: బ్రిటీష్ పాలకుల అకృత్యాలను, అరాచకాలను ఎదిరించి, తెల్లదొరల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు స్థానిక సుంకర వీరభద్రరావు భవన్ లో మంగళ వారం నిర్వహించారు. ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె సుభాని అధ్వర్యంలో అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు ఒక మహొజ్వల శక్తిగా ఎదిగారని, సాయుధ పోరాటంతో ఆంగ్లేయులను గడగడ లాడించారని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం సిద్దిస్తుందని బలంగా నమ్మి, దానికొరకు అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. కేవలం 27 సంవత్సరాల వయసులోనే బ్రిటీష్ సైనికుల తూటాలకు నేలకొరిగిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు భావితరాలకు స్ఫూర్తిదాయకమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, టౌన్ కమిటీ సభ్యులు పల్లపు మురళి, బత్తుల వెంకటేశ్వర రావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో యూకేజీ ప్రవేశానికి ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ సత్యనారాయణపురంలోని కేంద్రీయ విద్యాలయంలో యూకేజీ ప్రవేశానికి ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.వీ.రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ నందు బాల వాటిక-3 (యూకేజీ) ప్రవేశానికి అర్హత కలిగిన బాలబాలికల నుండి ఆన్‌లైన్ పద్దతిలో ధరఖాస్తులను ఆహ్వానించారు. 2023 సంవత్సరం మార్చి 31కు 5 సంవత్సరాలు నిండి ఉండి 6 సంవత్సరలోపు వయస్సు ఉండాలన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే మొండితోక

విశాలాంధ్ర-వీరులపాడు : ప్రజల చెంతకే పాలన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగానే వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చారని నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్రావు అన్నారు.వీరులపాడు మండలంలోని దొడ్డదేవరపాడు మరియు పెద్దాపురం గ్రామ సచివాలయాల ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మంగళవారం అర్హులకు మంజూరైన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ప్రజలకు అవసరమైన ప్రతి పని వారిని అడిగి తెలుసుకుని వారి ఇంటి ముందుకే అన్ని ప్రభుత్వ సేవలు సమకూర్చేలా పరిపాలన చేస్తున్నట్టు తెలిపారు. సాంకేతిక, ఇతర కారణాల మూలంగా ఏ ఒక్క పేదవాడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే సదుద్దేశంతో సీఎం ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం దాచవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కోటేరు లక్ష్మీ, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ నిప్పులపల్లి శాంతమ్మ, ఎంపీటీసీ సభ్యులు తోట నారాయణ, దొడ్డదేవరపాడు సర్పంచ్ చెంద్యాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

ఇంటివద్దే రేషన్ పంపిణీ చేయాలి-జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ వాహన అపరేటర్లు సమయపాలన పాటిస్తూ కార్డు దారుల ఇంటి వద్దే రేషన్ పంపిణీ చేయాలని జేసీ డాక్టర్ పీ.సంపత్ కుమార్ ఆదేశించారు. విజయవాడ లబ్బీపేట 244 రేషన్ డిపో, మొగల్రాజపురం రేషన్ డిపో 321 పరిధిలో రేషన్ పంపిణీ చేస్తున్న మొబైల్ వాహనాలు, పంపిణీని మంగళవారం జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్డు దారులు రేషన్ బియ్యం పంపిణీ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ విధానాన్ని ప్రతి నెల తప్పనిసరిగా తనిఖీలు చేసి పారదర్శకంగా పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎండీయు వాహన అపరేటర్లు ప్రతీనెల సమయ పాలన పాటిస్తూ కార్డు దారుల ఇంటి వద్దే మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ రేషన్ పంపిణీ చేయాలన్నారు. తప్పని సరిగా రేషన్ దుకాణాలు, యండీయు వాహనాలను పౌరసరఫరాల అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో 5 లక్షల 86 వేల 645 రేషన్ కార్డులుండగా వీటిలో 5 లక్షల 63 వేల 582 తెల్లరేషన్ కార్డులు, 23,063 అంత్యోదయ కార్డులున్నాయన్నారు. కార్డుదారులకు 958 రేషన్ దుకాణాలు 374 మొబైల్ వాహనాలు ద్వారా 8,375 మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల నుండి గోధుమపిండి కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నిత్యావసర సరుకుల పంపిణీలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఇంటిగ్రేటెడ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేసి తెలపవచ్చని తెలిపారు. వాహనాల ఆకస్మిక తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి జీ.మోహన్‌బాబు, సహాయ పౌరసరఫరాల అధికారి సీ.ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత సోదాలు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ కొత్తపేటలోని సాంఘిక శక్తులకు అవకాశం లేకుండా అక్రమ రవాణా, నిషేధిత పొగాకు, గంజాయి వంటి విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు విజయవాడ టూటౌన్ పోలీసులు విస్తృత సోదాలు చేపట్టారు. సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో, లా అండ్ అర్డర్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. సయ్యద్ అప్పలస్వామి కళాశాల, సుబ్రమణ్యం స్వామి ఆలయం, కొండ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్రమణ్యం మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల పై, నేరస్తుల కదలికలపై నిఘా ఉంటుందన్నారు. అదేవిధంగా బైక్ రాష్‌డ్రైవింగ్, ఆకతాయిల వేధింపులు నిఘా పెట్టారన్నారు. అలాగే స్దానిక ప్రజలకు మాట్లాడారు. ఆసాంఘిక కార్యకలాపాలపై తమ పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది, లా అండ్ అర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

1.6 కేజీల గంజాయి స్వాధీనం..అరెస్టు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గంజాయిని కలిగిన ఉన్న వ్యక్తిని గవర్నర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 1.6కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సురేష్‌బాబు వివరాలను వెల్లడించారు. కాళేశ్వరరావు మార్కెట్‌కు చెందిన ముత్యాల రవి(39) పాత ప్రభుత్వ ఆస్పత్రి ఏలూరు కాలువ వద్ద గంజాయితో కలిగి ఉన్నాడని పోలీసులకు సమాచాం అందింది. ఈమేరకు పోలీసులు అతని అదుపులోకి తీసుకుని 1.6కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఎస్సై జీ. ఫణీంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్టీఆర్ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విజయవాడ అర్బన్, మైలవరం, విజయవాడ రూరల్, చిల్లకల్లు, నందిగామ, తిరువూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిదిలో 4 అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులు, 34 ఆయా పోస్టులను రోస్టర్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు ఈ నెల 14వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా స్థానిక బుడమేరు వంతెన వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి మంగళవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం సాయి కుమార్, ఏఐవైఎఫ్ ఎన్టిఆర్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, నగర సహాయ కార్యదర్శి బెవర శ్రీనివాసరావులు మాట్లాడుతూ చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు దేశ పరిస్థితులను అధ్యయనం చేసి, అనేక ప్రదేశాల్లో తిరిగి, ప్రజలు పడుతున్న కష్టాలను ఆకలింపు చేసుకున్నారని చెప్పారు.

ముఖ్యంగా గిరిజనులు పడుతున్న కష్టాలు, గిరిజనులపై బ్రిటిష్ ముష్కరులు చేస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని ఎంచుకుని బ్రిటిష్ వారిని గడగడ లాడించారన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోవాలని పోలీస్ స్టేషన్లను ముట్టడించి మెరుపు దాడి చేయడం అల్లూరి సీతారామరాజుకి చెల్లిందన్నారు. అల్లూరి సీతారామరాజు ఆశయాలను నేటి తరం విద్యార్థి యువత కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు చందు ,సుధీర్ ,రంజిత్ ,జగదీష్ ,అయ్యప్ప ,శివ ,రాకేష్ ,కార్తీక్ ,కాళ్ల విజయ్ ,ఎస్‌వీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్ ఆధ్వర్యంలో:

ఉప్పలపాటి రామచంద్ర రాజు కార్యాలయం వద్ద అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు కె రామినీడు అధ్యక్షతన జరిగింది. ఏఐవైఎఫ్ నగర సహాయ కార్యదర్శి బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే బ్రిటిష్ తెల్ల దొరల పరిపాలనని తరిమికొట్టి, భారతదేశాన్ని దోపిడీ విముక్తి చేశారన్నారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 48వ డివిజన్ కార్యదర్శి ఎస్ వి రమణ, ఏఐవైఎఫ్ నాయకులు పి నాగరాజు, షేక్ అమీర్, బి ప్రవీణ్ పాల్గొన్నారు.

జగన్‌నన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఏ కొండూరు : చీమలపాడులో జగన్ అన్న సురక్ష కార్యక్రమాన్ని మండల తహశీల్దార్ చట్ల వెంకటేశ్వర్లు అధ్వర్యంలో మంగళవారం సచివాలయంలో నిర్వహించరు. ఈ సంధర్భంగా గ్రామంలో కుల దృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, వివాహ ధ్రువీకరణ పత్రం, ఆధార్ ఫోన్ అనుసంధానం, జనన ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్ లావాదేవీలు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, పంట సాగు హక్కు కార్డు, కొత్త రైస్ కార్డ్ (స్ప్లింట్), హౌస్ హెల్డ్ మ్యాపింగ్ విభజన లాంటి 11 రకాల సేవలను సచివాలయం ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని తహసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు జడ్పిటిసి భూక్య గన్యా ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి ఉప సర్పంచ్ సిరిమామిళ్ల వసంత ప్రసాద్ పిఏసిఎస్ అధ్యక్షుడు గుర్రాల వెంకట్రావు తో పాటు ఈవోపీఆర్డి రాధిక ఆర్ఐ స్రవంతి వీఆర్వో లక్ష్మయ్య పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబు సచివాలయ కార్యదర్శి గోపికృష్ణ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానంపై ఏరీస్ అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ : వ్యవసాయ రంగంలో వచ్చే సమస్యలను అధిగమించేందుకు, మారుతున్న నూతన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ఏరీస్ ఫ్యూచరా-2023 వర్క్‌షాపుని రూపొదిం చినట్లు ఏరీస్ సంస్థ పేర్కొంది. హైదరాబాద్‌లో మూడు రోజులు జరిగిన ఈ వర్క్‌షాపులో వ్యవసాయ రంగానికి చెందిన శాస్త్రవేత్తలు, వ్యాపార, పరిశ్రమల రంగంలో ప్రసిద్ధి చెందిన నిపుణులు పాల్గొని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే అధునాతన పద్దతులపై అవగాహన కలిగించినట్లు ఏరీస్ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాహూల్ మిర్చందాని తెలిపారు. ఈ సదస్సులో సీనియర్ ఏరీస్ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సౌత్ రీజియన్ జయప్రదీప్ సుబ్రమణియన్, ఐసీఎం డైరెక్టర్ హెచ్ఎస్కే.తంగిరాల తదితరులు పాల్గొని రైతులకు అవగాహన కలిగించారు.

ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)కి అభినందనలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలు గ్రామం తో కలిపి ఏడు గ్రామాలకు మంచినీటి వాటర్ ట్యాంకులను ఎంపీనిధుల నుండి అందించిన విజయవాడ ఎంపీ. కేశినేని. శ్రీనివాస్ (నాని)కీ విజయవాడ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నె ట్టెం. రఘు రామ్,కీ ఇన్ని మంచినీటి ట్యాంకులు రావటానికి చొరవ చూపిన మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్. రాజగోపాల్,తాతయ్య కు పెనుగంచిప్రోలు మండల ప్రజలు తరుపున తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల. సీతారామయ్య ప్రత్యేకం అభినందనలు తె లి పారు.

మహిళ మృతికి కారణమైన సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేయాలి

తెలుగుదేశం నాయకులు కొట్టేటి హనుమంతరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): మహిళ మృతికి కారణమైన పాత గవర్నమెంట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేష్ ను ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేసి ఈ సంఘటనపై విచారణ జరిపించాలని తెలుగుదేశం నాయకులు ,మాజీ కార్పొరేటర్ కొట్టేటి హనుమంతరావు డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బుద్ద వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణం గానే ప్రసవానికి వచ్చిన మహిళ మృతి చెందిందని విమర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పుష్ప హోటల్ సెంటర్లో ఒక ప్రైవేటు హాస్పిటల్ నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం వద్ద లక్షల్లో జీతం తీసుకుంటూ తన ఆసుపత్రి కోసం ఆయన పని చేస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజల ప్రాణాలు అంటే లెక్కలేని రీతిలో వ్యవహరిస్తున్నారని ,ఇంత జరిగినా ప్రభుత్వం ఆయన పై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను తిరిగి ఇళ్ళకు పంపించేటప్పుడు ,అలాగే మృతి చెందిన వారి మృతదేహాలను తిరిగి పంపించేటప్పుడు అవసరమయ్యే అంబులెన్స్ వాళ్లతో కుమ్మక్కై రోగులను విపరీతంగా దోచేస్తున్నారని తెలిసినా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని హయాంలో ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీగా తయారయిందని ,పేదలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అసలు వైద్యం దక్కడం లేదని హనుమంతరావు మండిపడ్డారు. మహిళ మృతికి కారణమైన పాత ఆసుపత్రి సూపరింటెండెంట్ ను వెంటనే సస్పెండ్ చేసి, విచారణ చేయడంతో పాటుగా మహిళ మృతికి గల కారణాలను పోస్టుమార్టం రిపోర్టుని వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ఆ మహిళ కుటుంబానికి న్యాయం చేసే వరకు తెలుగుదేశం పార్టీ పరంగా పోరాడుతామని హెచ్చరించారు. తెలుగుదేశం మహిళా నాయకురాలు బూదాల నందకుమారి మాట్లాడుతూ మహిళలనే పాత ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా నియమిస్తే మేలని, వైద్యానికి వచ్చిన మహిళలు తమ సమస్యలను చెప్పుకునేందుకు వీలవుతుందన్నారు. పేద మహిళలకు, పేద రోగులకు వైద్యం అందని పరిస్థితులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్నాయని విమర్శించారు. మృతి చెందిన మహిళకు న్యాయం జరగకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కర్రి సునీత, ఈగల సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త సెల్టోస్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 4న కొత్త సెల్టోస్ విడుదల చేస్తున్నామని భారతదేశపు ప్రీమియం, అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న కారు తయారీదారు కియా ఇండియా ప్రకటించింది. కొత్త అవతారంలోని సెల్టోస్, తాజా డిజైన్, శ్రేణిలోనే మెరుగైన ఫీచర్స్ ను కలిగి ఉంది. తమ శ్రేణిలోని ప్రముఖ ఫీచర్స్, డిజైన్ నాయకత్వంతో ఆటోమొబైల్ పరిశ్రమలోనే సెల్టోస్ బ్రాండ్ కొత్త విప్లవాన్ని ఆరంభించింది. కొత్త సెల్టోస్ శ్రేణిని మరోసారి పునః కనుగొనడానికి సిద్ధంగా ఉంది. జూన్ 30న కొత్త సెల్టోస్ టీజర్ ను కియా విడుదల చేసింది.

న్యూమాన్ హోమ్ స్టూడియో అకాడమీ ఇండియా ఎడిషన్ సీజన్ 2 ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : లెజెండరీ స్టూడియో స్పెషలిస్ట్ న్యూమాన్ బెర్లిన్ భారతదేశంలో హోమ్ స్టూడియో అకాడమీ రెండవ సీజన్ ను ప్రారంభించింది. ఈ సీజన్ ను ప్రముఖ కళాకారుడు, సంగీత స్వరకర్త, నిర్మాత, అరేంజర్ మేఘదీప్ బోస్తో కంపోజర్, మ్యూజిక్ ప్రొడ్యూసర్, గాయకుడు, సౌండ్ ఇంజనీర్, కార్డ్ ఫాదర్ స్టూడియో వ్యవస్థాపకుడు సన్నీ ఎంఆర్, సంగీత నిర్మాత, స్కోరింగ్, మిక్సింగ్, మాస్టరింగ్ ఇంజనీర్, సంగీతకారుడు, మ్యూజిక్ కొలాబరేటర్ సాయి శ్రావణం, గిటారిస్ట్, సౌండ్ ఇంజనీర్, చీఫ్ కన్సల్టెంట్ -వైఆర్ఎఫ్ సంగీత నిర్మాత విజయ్ దయాల్, సౌండ్ ఇంజనీర్, సంగీత నిర్మాత, సినిమా కన్సల్టెంట్, టీఏజీ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు (ది ఆడియో గై) ఓంకార్ తమన్ మార్గదర్శనం చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలి

విశాలాంధ్ర -విజయవాడ (వన్‌టౌన్): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మూకల అప్పారావు, ప్రధాన కార్యదర్శి నడిపినేని వెంకట్రావులు కోరారు. రాష్ట్రంలో ఎంఈవో1, ఎంఈవో2 పదోన్నతులు, బదిలీలు అయ్యాయని, కాని 13వేల మంది ఉపాధ్యాయులు వివిధ మున్సిపల్ పట్టణాలలో, నగర పాలక సంస్థలో ఉన్నారని, వారి సమస్యలను పరిష్కారించాలని పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని ఎంఈవో2 పోస్టులకు ఆయా పట్టణ, నగర పరిధిలోని సీనియర్ హెచ్‌యంల, సీనియర్ ఎస్ఏలకు ఇవ్వాలన్నారు. ఇప్పటికే మంజూరై ఉన్న అర్బన్ డిప్యూటీ ఈవో పోస్టులకు నగర పాలక సంస్థలోని సీనియర్ హెచ్‌యంలకు పదోన్నతి కల్పించాలని, డిప్యూటీ ఈవో పోస్టు మంజూరు కానీ నగర పాలక సంస్థలకు డిప్యూటీ మంజూరు చేసి సీనియర్ హెచ్‌యంలకు పదోన్నతి కల్పించాలని కోరారు. సర్వీస్ రూల్స్ 2016 ప్రకారం అవసరమైతే మార్పులు చేసి తక్షణమే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని పేర్కొన్నారు. నూతన సర్వీస్ రూల్స్ నూతన జిల్లాల ప్రాతిపదికన ఇవ్వాలని, జీవో నెంబ 84 ప్రకారం పర్యవేక్షణ అధికారులు బదలాయింపులు పరిశీలన చేయాలని తెలిపారు.

గంటలు, రోజువారీ వినియోగానికి వి సూపర్ డేటా ప్యాక్‌లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, రెండు ప్రత్యేకమైన సాచెట్ డాటా ప్యాక్‌లను ప్రవేశపెట్టింది. సూపర్ అవర్, సూపర్ డే పేరుతో లభించే ఈ ప్యాక్‌లు వి ప్రీపెయిడ్ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం లేకుండా ఉచితంగా డాటాను వినియోగించుకునేలా చేస్తాయి. సరసమైన ధరతో వి సూపర్ అవర్ అపరిమిత డాటాను 60 నిమిషాల పాటు రూ. 24, వి 'సూపర్ డే' 6 జీబీ డాటాని 24 గంటల పాటు కేవలం రూ. 49లకే పొందవచ్చు. వి వినియోగదారులు వి యాప్, వెబ్‌సైట్‌లో లేదా సమీపంలోని స్టోర్‌లో సరికొత్త డాటా ప్యాక్‌లతో రీఛార్జ్ చేసుకోవచ్చు.

అల్లూరి 125 జయంతి ముగింపు ఉత్సవాలకు హాజరుకాలేం

-వేడుకల కమిటీకి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ

విశాలాంధ్ర-విజయవాడ : అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు ఉత్సవాల్లో తాము పాల్గొనలేమని అల్లూరి 125వ జయంతి వేడుకల కమిటీ కన్వీనర్ జి.రఘురామరాజుకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంళవారం లేఖ రాశారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సభకు ఆహ్వానించినందుకు సంతోషం అన్నారు. అల్లూరి సీతారామరాజుకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుల విముక్తి కోసం, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు అన్నారు. నేడు అదే గిరిజనులు వీధుల్లో పడి పునరావాసం కోసం పోరాడుతున్నారన్నారు. అల్లూరి స్ఫూర్తితో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవాల్ని విజయవాడలో మీరు నిర్వహిస్తున్న కార్యక్రమానికి సీపీఎం హాజరు కావడం లేదని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమానికి వెన్నుపోటు పొడిచి, గాంధీ హంతకులు గాడ్సేలను దేశభక్తులుగా కీర్తిస్తున్న బీజేపీ నాయకులను ఈ సభకు పిలవటం ఆమోదయోగ్యం కాదన్నారు. తెలుగు ప్రజలకు అవమానం, అల్లూరి సీతారామరాజుకు అపచారం అన్నారు. త్యాగధనులను స్మరించేటప్పుడు ద్రోహులను పిలవటం అంటే అల్లూరి సీతారామరాజు త్యాగాలను అవమానించటమే అవుతుందన్నారు. సభకు రాలేనందుకు విచారిస్తున్నట్లు పేర్కొన్నారు.

అల్లూరి స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బీ భవనంలోని రాష్ట్ర ఎస్టీ కమిషన్ కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా ఆయన అల్లూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వారి దురాగతాలకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఉద్యమ కెరటమైన అల్లూరి గిరిజనుల హక్కులు, స్వాతంత్ర్యం కోసం పోరాడి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని పేర్కొన్నారు. ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుని చరిత్ర బావితరాలకు ఆదర్శప్రాయమని, నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.

రోశయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,మాజీ గవర్నర్ దివంగత డాక్టర్ కొణిజేటి రోశయ్య 90వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిమాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రనికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గెల్లా సంధ్యారాణి, నోముల స్వప్న, నూకల బాలకృష్ణ, నకిరకంటి రమేష్, తాండవ కృష్ణ, గెల్లా వైకుంఠేశ్వరరావు, నోముల సుదర్శన్, మద్దుల ఉమామహేశ్వరరావు, కాకరపర్తి సోమేశ్వరరావు, పేరం సైదేశ్వర రావు, నకిరకంటి వెంకట్, వేదులాపురి సైదా, షేక్ ఇషావలి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నారుమడుల తయారీ... యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర-తిరువూరు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా తిరువూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు కనీస వర్షపాతం కురవలేదు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటకాలం దాటిపోతే పంట దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతాంగం ఆందోళన చెందుతున్నారు. మరో వారం రోజుల్లో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో దమ్ము నారులు పోసుకోవాలని వ్యవసాధికారులు సూచిస్తున్నారు. ఈ అత్యవసర సమయంలో దమ్మునారు పెంపకం పై రైతాంగం తగు జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యకరమైన నారు, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బీ పీ టి 5204, ఎంటీయు 1061, ఎంటీయు 1262, ఎంటీయు 1224 రకం వరి విత్తనాలు సాగుచేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

దమ్మునారు నారుమడి తయారీ

వరిసాగులో నారుమడి తయారీ, యాజమాన్య పద్ధతులు చాల కీలకం. మడి తయారు చేసుకోవడం, విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు తీసుకుంటే నారు ఆరోగ్యంగా పెరుగుతుంది. నారు మడి పెంపకంపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలి. వరి నారు మడి వేయాలనుకుంటే ముందుగా వేసవికాలంలోనే లోతు దుక్కులు చేసుకోవాలి. నారుమడి ఆఖరి దుక్కిలో చివికిన పశువుల పెంటను 2 నుండి 3 టన్నులు వేయాలి. నారుమడిని 12 రోజుల వ్యవధిలో మూడు దఫాలు దమ్ము చేసి చదును చేయాలి. నారుమడి లో నీటిని పెట్టేందుకు, నారుమడి నుంచి నీటిని బయటకు పంపించేందుకు కాలువలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది.

నారుమడిలో సస్యరక్షణ చర్యలు

దొడ్డు రకాలయితే ఎకరానికి 25కిలోలు, సన్న రకాలైతే 20 కిలోల విత్తనం సరిపోతుంది. మెట్ట నారుమళ్లకు కిలో విత్తనానికి 3గ్రాములు కార్బండిజమ్‌ను తడితో పట్టించి ఆరబెట్టి మడిలో చల్లుకోవాలి. దమ్ము చేసిన నారుమడులు అయితే లీటరు నీటికి 1గ్రా. కార్బండిజమ్ కలిపిన ద్రావణంలో 24 గంటలు విత్తనాలను నానబెట్టి ఆ తరువాత మండెకట్టి మొలకలను నారుమడిలో చల్లుకోవాలి. తక్కువ నిద్రావస్థ విత్తనాలకైతే లీటరు నీటికి 63మి.లీ, ఎక్కువ నిద్రావస్థ విత్తనాలకైతే 10మి.లీ గాఢ నత్రికామ్లం కలిపి, ఆ ద్రావణంలో 24 గంటలు నానబెట్టి కడిగి మండె కట్టాలి. 5 సెంట్ల నారుమడికి విత్తనం చల్లే ముందు1 కిలో, పన్నెండు రోజుల తర్వాత మరో కిలో నత్రజని వేయాలి. ఒక కిలో భాస్వరం, ఒక కిలో పటాస్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలన్నారు. శిలీంధ్ర నాశిని తో విత్తన శుద్ధి చేయాలి. ఒక ఎకరా వరి సాగుకు సంబంధించి 5 సెంట్ల భూమిలో 25 కిలోల వరి విత్తనాల నారు పెంచాలి. నారుమడిలో ఒక ఆకు పూర్తిగా పురి విచ్చుకునే వరకు ఆరు తడులు ఇచ్చి, తర్వాత పలుచగా నీరు నిల్వ కట్టాలి.

జింకు లోప నివారణకు లీటరు నీటికి 2గ్రా. జింకు సల్ఫేట్ కలిపి పిచికారి చేయాలి. మెట్ట నారుమడిలో ఇనుపధాతు లోపాన్ని గమనిస్తే మొక్క వయసును అనుసరించి అన్నభేది 0.5నుంచి 1గ్రా. నిమ్మ ఉప్పు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. నారు తీసే ఏడు రోజుల ముందు గుంట నారుమడి(2.5 సెంట్లకు) 400గ్రా. కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఇసుకతో కలిపి చల్లి పలుచగా నీరు ఉంచాలి. నారుమడిలో కలుపు నివారణకు ఎకరా నారుమడికి బ్యూటాకోర్ లేదా బెందియోకారబు 2 లీటర్ల మందును 200 లీటర్ల నీటితో కలిపి విత్తిన 8వ రోజున మడిలో నీటిని తీసివేసి పిచికారీ చేసుకోవాలి. నారు మళ్ళలో ఉల్లికోడు, కాండం తొలిచే పురుగు, తామర పురుగులు ఆశించి నష్టం కలగ చేయకుండా సెంటు నారుమడి లో10 వ రోజు, 17 వ రోజు క్లోరిపైరిపాస్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. నారు తీయడానికి 7 రోజుల ముందు 160 గ్రాములు కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకలో కలిపి పల్చగా నారుమడిలో చల్లుకోవాలి.

దమ్మునారు వల్ల ఉపయోగాలు

మొక్కకట్టిన గింజలు నూరు శాతం మొలకలు వచ్చి బురద నేలలో ఏపుగా, ఆరోగ్యంగా పెరుగుతుంది, లూజు నేలలో వేరువ్యవస్థ బాగా విస్తరిస్తుంది, నారు పోసిన 20 రోజులకు నాటుకునేందుకు తయారవుతుంది. నారు పీకేటప్పుడు కూడా తల్లివేరు తెగిపోకుండా ఉంటుంది, దీనివల్ల నారు త్వరగా ఎదగడానికి ఉపకరిస్తుంది. చీడపీడల బెడద నుంచి పైరును కాపాడుకోవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

ఆంధ్రా ఆస్తులు అమూల్‌కు కట్టపెడుతున్నారు

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆంధ్ర ఆస్తులు అమూల్‌కు కట్టపెడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గుజరాత్ కి దాసోహం చేస్తూ ఆంధ్రా సహకార రంగాన్ని నిరీర్యం చేస్తూ అమూల్ కి కోట్లాది రూపాయలు దోచిపెట్టటమే కాక ఒంగోలు విశాఖ డెయిరీలని తిమింగలంలా మింగేసి నేడు చిత్తూరు డెయిరిని పభుత్వ లాంచనలతో అమూల్ కి కట్టబెట్టిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) ల గురించి అసత్యాలు మాట్లాడటాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఖండించారు. జగన్ మోహన్ రెడ్డి చేసే ఆరోపణ సిగ్గు చేటని, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకే తాటి మీద ఉండి ఆనాడు శిఖండి లక్ష్మి పార్వతి కబంధ హస్తాల నుండి పార్టీని కాపాడుకున్నామని వెన్నుపోటు ఆరోపణ తరువాత ఐదు సార్లు శాసన సభ్యునిగా , రెండు సార్లు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఒక సారి నవ్యాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా , ఐదు సార్లు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడుగా చంద్రబాబు ఎన్నికయ్యారన్నారు. 2004 లో అధికారంలోకి వస్తె ఆర్టీసి హాస్పిటల్స్ వంటి సంస్థలను చంద్రబాబు తన వారికి అప్పజెప్పేసే వారని ఆరోపించిన జగన్ మోహన్ రెడ్డి, 2004,2009 లలో ఎంపి కేశినేని, మాజీ మంత్రి నారాయణ రాజకీయాల్లో లేరని వారిపార్టీ ప్రతినిధులు కూడా కాదనే పరిజ్ఞానం కూడా లేకుండా ఎవరో రాసిన స్క్రిప్ట్ చదవటం అవివేకమని రాజకీయాల్లో మచ్చ రాకూడదని తన 80 ఏళ్ల వ్యాపారాన్ని సైతం తృణ ప్రాయంగా వదిలేసిన ఎంపి కేశినేని లాంటి ఒక్క ప్రజా ప్రతినిధిని వైసీపీలో కానీ ఇతర పార్టీల్లో కానీ చుపించగలరా అని పెందుర్తి శ్రీనివాస్ ప్రశ్నించారు.

ఘనంగా వంగవీటి మోహన రంగ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వంగవీటి మోహన రంగ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం విజయవాడ గులాబీ తోట వి యం రంగా గార్డెన్స్ లో యర్రంశెట్టి శ్రీనివాస్ మిత్ర బృందం ఆధ్వర్యంలో జయంతి వేడకలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా కొండా య గుంట మల్లీశ్వరి బలరామ్,గౌతమ్ పబ్లిక్ స్కూల్ అధినేత పంద్రంకి శేఖర్ హాజరైయ్యారు. తొలుత వి యం రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వి యం రంగా లేని లోటు తీరదని, ఆయన ఆశయాలను సాధిస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పురమా శ్రీధర్,కొండా య గుంట రాము,మన్నే సునీల్, కురిటి శివ,ఈమని శ్రీధర్,అనిల్,చందు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనుల పర్యవేక్షించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్థానిక పీడబ్ల్యూటీ గ్రౌండ్‌లో జరుగుతున్న అంబేద్కర్ పార్కు పనులను నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహం ముఖం, ఇతర భాగాల నిర్మాణం, ఉద్యానవనం ఏర్పాటు, ప్రాజెక్టుపై నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి సమయాల్లో సైతం పనులను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు, అధికారులకు దిశానిర్దేశం చేసి పనుల్లో వేగం పెంచుతున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి సంబంధించిన డిజైన్లలో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ కార్మికుల భద్రతకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు తెలిపారు. పనుల నిర్వహణలో కొన్ని రోజుల క్రితం, 125 అడుగుల విగ్రహం యొక్క ముఖం, తల, రాజ్యాంగ పుస్తకం మరియు ఇతర భాగాలు వర్క్ షాప్‌ల నుండి సైట్‌కి వచ్చాయని, స్టెయిన్‌లెస్ స్టీల్ ఆర్మేచర్ ఫ్రేమ్‌వర్క్ తరువాత ఇన్‌స్టాల్ చేయబడే భాగాలను కార్మికులు ప్యాచ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంబంధించిన పనులు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని, గ్రానైట్ ఫుట్పాత్, ల్యాండ్ స్కేప్, కాంపౌండ్ నిర్మాణం తుది దశకు చేరుకోవటంతో పాటు పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రంగా జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో వంగవీటి మోహనరంగా జయంతి సందర్భంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక లక్ష్మీటాకీస్ కూడలిలోని రంగా విగ్రహానికి పూలమాల వేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సురేష్‌నాయుడు, అడపా శ్రీనివాసరావు, నందమూరి వెంకటేశ్వరరావు, తోట కృష్ణకిశోర్, జాఫర్‌బాబా, షేక్ యాసిన్, రెడ్డి నటరాజు, జేటీ రాజేంద్రప్రసాద్, ఓలేటి దుర్గారావు పలువురు రంగా అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వభూముల క్రమబద్ధీకరణకు ప్రతిపాదనలు రూపొందించాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాలు, నగర పాలక సంస్థ పరిధిలోని రోడ్లు భవనాలు, జలవనరుల శాఖ, రెవెన్యూ, మున్సిపల్ కార్పొరేషన్ భూముల క్రమబద్దీకరణపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యేలు ఎం.విష్ణువర్థన్, వీ.శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్‌లు ఆయా నియోజకవర్గాల పరిధిలోని భూముల క్రమబద్ధీకరణ, ఇతర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో జేసీ డాక్టర్ పీ.సంపత్‌కుమార్, వీఎంసీ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్‌కలెక్టర్ అదితిసింగ్, నార్త్ తహాశీల్దార్ మాధురి, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, ప్రోటోకాల్ సెక్షన్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, సిటీప్లానర్ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

యూరియా విక్రయదారులు నిబంధనల మేరకే రైతులకు అమ్మకాలు నిర్వహించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం యూరియా అమ్మకాలపై కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డిల్లీరావు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం రైతులకు సబ్సిడీపై యూరియా సరఫరా చేస్తుందన్నారు. రైతు పండిస్తున్న పంట, విస్తీరణం ఆధారంగా 50 బస్తాల యూరియా మాత్రమే ఆధార్‌తో ఈ-పోస్ కొనుగోలు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయా డీలర్లపై నిఘా ఉంచాలని, ఎక్కువ అమ్మకాలు నిర్వహించే యూరియా విక్రయదారుల నుండి రైతుల వివరాలను సేకరించి కొనుగోలుపై విచారణ చేయాలన్నారు. కేంద్రం రూ.2,220 సబ్సిడీ భరిస్తూ కేవలం రూ.266 రైతుకు యూరియా అందిస్తుందని, నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు నిర్వహించే వారికి జరిమాన, లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో అధిక అమ్మకాలు నిర్వహించిన 20 మంది డీలర్ల విక్రయాలను సమీక్షించి చట్ట పరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.నాగమణమ్మ, టెక్నికల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పాల్గొన్నారు.

సంక్షేమానికి జగనన్న సురక్ష : ఎమ్మెల్యే సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : అర్హత కలిగిన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు సత్ఫలితాలు అందుతున్నా యని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. మంగ ళవారం జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచి ప్రోలు, అనిగండ్లపాడు గ్రామలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్,జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని. ఉదయభాను పాల్గొన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గతంలో కుల ఆదాయ జనన మరణ ధ్రువీకరణ పత్రాలు ఆధార కార్డులో మార్పులు మొబైల్ నెంబర్ లింక్ తదితర సేవలు పొందాలంటే మండల కేంద్రానికి వెళ్లాల్సిందే అని ఆయా ధ్రువపత్రాల సేవలను బట్టి మీసేవ కేంద్రాలలో 50 నుంచి 500 కు చెల్లించి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదన్నారు.నేడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక చర్యలు చేపట్టారని అన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో అర్హత ఉండి వివిధ కారణాల చేత సంక్షేమ పథకాలు అందని నిరుపేదలను గుర్తించి వారికి 11 రకాల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమనికి శ్రీకారం చుట్టారన్నారు అని అన్నారు.రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తడుతూన్న ఏకైక ప్రభుత్వం మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఆంధ్రప్రదేశ్ లోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి అని నేడు పెనుగంచిప్రోలు గ్రామానికే 5000 కుటుంబాలకు గాను వివిధ సంక్షేమ పథకాల ద్వారా 76 కోట్ల రూపాయలు అందివ్వడం జరిగిందన్నారు. ఇంతటి సంక్షేమాన్ని అందించే జగనన్న ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు వేల్పుల పద్మకుమారి,జ్యోతి బ్రహ్మం,ఎంపీపీ మార్కాపూడి.గాంధీ,జడ్పిటిసి ఉట్ల నాగమణి,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు,చెనీ కుమారి,మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేల్పుల రవికుమార్,మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాస్,జిల్లా ఎస్సీ సెల్ నాయకులు కనకపుడి భాస్కరరావు, పెనుగంచిప్రోలు మండల సచివాలయాల కన్వీనర్ కన్నమాల శామ్యూల్,సొసైటీ అధ్యక్షులు గింజుపల్లి నరసింహారావు,పిడికిటి కోటేశ్వరరావు,మండల సమైఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ,వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు,నియోజకవర్గ,మండల ప్రత్యేక అధికారులు ఉమామహేశ్వరరావు,సత్యనారాయణ,ఎమ్మార్వో కే లక్ష్మీ కళ్యాణి,ఎంపీడీవో ఎస్వీ ప్రసాద్,పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడు ముఖ్య నాయకులు,ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.10 వేల 480 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నిబందనలు ఉల్లంఘించిన పలువురిపై కార్పొరేషన్ కోర్టులో నేరం రుజువు కావటంతో న్యాయమూర్తికి అపరాద రుసుం విదిస్తూ తీర్పు చెప్పారు. నగరంలో పలు వీధుల్లో జనావాసాల మధ్య సంచరించేందుకు కారణమయిన పందుల పెంపకం దారులు, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహింస్తున్న వ్యాపారులు, విచ్చలవిడిగా పశువులను రోడ్లుపైకి వదులుతున్న వ్యక్తులు, రోడ్లపైన చెత్త వేసే వారిని నగర పాలక సంస్థ అధికారులు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరు పర్చారు. ప్రతి వారం నిర్వహించి మొబైల్ కోర్డులో భాగంగా సర్కిల్-1 కార్యాలయంలో మంగళవారం ఈ కేసులను విచారిరంచిన మొబైల్ కోర్టు న్యాయమూర్తి వీ.విజయ్‌కుమార్‌రెడ్డి నిందితులపై నేరం రుజువు కావటంతో వారికి రూ.10,480 జరిమానాను విధించినారు. మరోసారి పునరావృతం అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని న్యాయమూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్-1, హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల కట్టడికి ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టి నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. నషాముక్తి భారత్ అభియాన్‌లో భాగంగా మాదక ద్రవ్యాల నివారణకు చేపట్టిన చర్యలపై మంగళవారం రాష్ట్ర స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ కమీటి సమావేశాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహార్‌రెడ్డి ఆయన కార్యాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జిల్లాలో గత ఐదు నెలలుగా గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై దృష్టి పెట్టామన్నారు. విజయవాడ పరిధిలోని గంజాయి వినియోగం హాట్‌స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాల్లో, మాదక ద్రవ్యాల వినియోగించే ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేశామన్నారు. గంజాయి అమ్మకం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించామన్నారు. జిల్లాలోకి ఎలాంటి డ్రగ్స్ ప్రవేశించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కళాశాల స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి సరఫరా దారులను అదుపులోకి తీసుకుని వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పేదల నివాస ప్రాంతాలు, మురికి వాడలు, పాఠశాలలు, కళాశాలల్లో మత్తుపదార్థాల వినియోగిస్తే కలిగే దుష్ఫలితాలు, చట్టాలు, కేసులపై అవగాహన కల్పిస్తునట్లు వివరించారు.

జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్. మల్లేశ్వరరావు తెలిపారు.1, 9, 2 మరియు 10 సచివాలయముల వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ నాలుగు సచివాలయములలో 4,585 గృహాలకుగాను 3,449 వాలంటీర్ ద్వారా సర్వే నిర్వహించగా, 771 సర్విస్ రిక్వెస్ట్ లు రాగా, అందు 584 రిక్వెస్ట్ లు పరిష్కరించబడినట్లు కమీషనర్ తెలిపారు.ఇందులో ముఖ్యంగా కమ్యూనిటి, ఇన్ కం, ఇంటిగ్రేటెడ్, ఆధార్ లింకు, రేషన్ కార్డు, హౌస్ హోల్డ్ స్ప్లిట్టింగ్ మొదలగు సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు . సదరు క్యాంప్ ల వద్ద మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేసి అవసరమైన పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చుట జరుగుచున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, గృహసారథులు, నోడల్ అధికారులు, మొదలగువారు పాల్గొన్నారు.